Regd No. N. 44
M. 5

పడిపత్రిక ౦ ౧౦౧

To Let

గోలకొండ పత్రిక

To Let

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక 103437

౦ పుటము ౧ ... స్వభాను ఫాల్గుణ శు ౧౨ [౨-౬-౧౯౪౪] సోమవారము ● సంచిక ౨౬

ఆంధ్ర మహాసభాధ్యక్షుని ప్రకటన

[illegible]

మనవి

రాబోవు గురువారము మా కార్యాల యము ఉగాది పండుగ సెలవగు టచే సంచిక వెలువడదు!

ఏర్పాటు [illegible] యుంచిరి ఈ వ్యవహారములో కన్నా కంటె [illegible] సుఖము కనుపడలేదు.

వరంగల్లు, మానుకోట, ఖమ్మము, మధిర, [illegible] కొందరైన [illegible] కర్తవ్యము [illegible] మాత్రమే [illegible] ఆరోపించ [illegible] జరిగియుండి [illegible] ఈ ఆక్షేపక [illegible] కార్యకారిణీసభాధ్యక్షులకు కేవలనిర్బాధ్యత కల [illegible] ప్రక టనను చేయుటకు [illegible] విచారము కలి గించుచున్నది.

[illegible]

వెంకటరంగారెడ్డి

డిగ్రీలులేని వైద్యులు

౨౬, ౨౭, ౨౮ ఏప్రిల్ ౧౯౪౪ తేదీలయందు ఆగ్రాలోని ఆలిండియా ఆయుర్వేద విద్యాపీఠము (గవర్న మెంటు జనరల్) పక్షమున పండిత సూ, కు. శాస్త్రి గారి ఆధిపత్యమున వివేకవర్ధినీ హైస్కూలులో తెలుగు భాషలో ఈ క్రింది పరీక్షలు జరుపబడును. ఇవి సంవత్సరమునకు ఒక మార్చు జరుగును.

వైద్య పరీక్షలు

౧ "ఆయుర్వేద విశారద" ఫీజు ౨౫ రు. ౧వ పేపరు [illegible] ముఖ్యమైన విధానము, (ప్రమే హాది) [illegible] చికిత్స,

౨వ పేపరు శార్ఙ్గధరసంహిత, (పూర్తి) సుశ్రు తము (శారీరస్థానము) రసరత్నహారము, సంజీవ నము.

౩వ పేపరు ప్రాక్టికల్ పరీక్ష (ఔషధపరిచయము [illegible] నాడీపరీక్షాది సమగ్ర రోగిచికిత్స మొదలగు విషయములపై నుం డును)

౨ ఆయుర్వేదభూషణ, ఫీజు ౬౦ రు. ౩ శిరోమ ణి, రు ౭౦ ఫీజు, "ఆచార్య" ఫీజు ౧౦౦.

యూనానీ డిగ్రీలు

హకీ - మాజిక్, హకీ - ఎ - షేరు, తబీబ్- [illegible]

హోమియోపతీ డిగ్రీలు

౧ హెచ్-ఎల్-యం ఎస్-
౨ హెచ్-యం బి.
౩ హెచ్-యం-డి-

[illegible]

బంగళా

అద్దెకు కావలెను

[illegible] బిక్ బాగ్ బాగు క్రొత్తయుండ్లవద్ద ఒక రెండతస్తుల జబ్బనుడి పైనుబంగళా అద్దె కమునకున్నది. ఇందులో 40 లైట్లు ఫైక్ ఫిటింగుతో సహా యున్నవి. సాబా ను రాళ్లు పరచియున్నవి. భావి నల్లాలు లేడీ మోరుంజులు, 5 గదులు, ఇరుపగేటు కలిగియున్నది

నెలకు 60 కిరాయి

యివ్వబడును

వివరములకు—

బాక్సు నెం. 91

గోలకొండ పత్రిక హైదరాబాదు

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర ఫాల్గుణ శు ౧౨ సోమవారము

అమెరికా సభాపతి ఎన్నికలు

ఉత్తర అమెరికాఖండ మధ్యభాగము యూ. యస్. ఏ! అని యింగ్లీషులో అందురు. అనగా అమెరికా సంయుక్త సంస్థానములు అని యర్థము. దీనినే యిందు సంగ్రహముగా అమెరికా అని యందుము. ఆ దేశము ఒక కాలములో ఇప్పటి మన యిండియా వలె ఇంగ్లీషువారికి లోబడియుండెను. కాని వారు స్వాతంత్ర్య ప్రియులై తిరుగబడి యుద్ధముచేసి యింగ్లీషు సైన్యాలను ఓడించి స్వాతంత్ర్యమును ౧౭౭౬ క్రీ.శ లో స్థాపించుకొనిరి. అప్పటినుండి నేటివరకు అమెరికా దేశము విజృంభించుచూ ప్రపంచ శక్తులలో మూలశక్తిగా యేర్పడినది.

అమెరికాలోని రాజ్యాంగము ఒక విచిత్రమైనట్టిది. దానినిగూర్చిన పూర్తి వివరములుకాని సూచనకాని సంపాదకీయములో వ్రాయునంతటి యవసరముండదు. కాని మన జనులకు ప్రత్యేకముగా దానినిగూడా వ్రాసి తెలుపుట యవసరమైపోయినది. అమెరికాలో ౪౮ సంస్థానాలు లేక సూబాలు ఉన్నవి. అవన్నియు కలసినందున ఆ ప్రభుత్వాన్ని ఫెడరల్ ప్రభుత్వమందురు. ఆ ప్రభుత్వానికిన్ని రెండుశాసనసభలున్నవి. ఒకటి సెనెట్- రెండవది ప్రతినిధిసభ (Representative assembly) ఈ రెండున్నూ కలసి కాంగ్రెసు అనుపేరుతో వ్యవహరింపబడుచున్నవి. సెనెట్‌కు ౪౮ సంస్థానాలలోని ప్రతిదానినుండి ఇద్దరుసభ్యులు ఎన్నుకొనబడుదురు. ప్రతినిధి సభకు జనసంఖ్యనుబట్టి ప్రతినిధుల ఎన్నుకొందురు. ఇంచుమించు ౪౩౫ మంది సభ్యులిప్పుడున్నారు,

అమెరికాలోని రాజ్యాంగానికి మూడుముఖ్యాంగాలున్నవి. ౧. కార్యనిర్వాహక వర్గము [ఎక్జిక్యూటివ్] ౨. శాసనసభలు ౩, న్యాయశాఖ. ఇతర ప్రజాస్వామ్య ప్రభుత్వాలలో శాసనసభకు కార్యనిర్వాహక వర్గము లోబడియుండును, కాని అమెరికాలో కార్యనిర్వాహక వర్గము స్వతంత్రమైనది. కాంగ్రెసు నిర్ణయాలను కా.ని.వర్గానికి మనవైస్రాయిగారు రద్దుచేసినట్లుగా రద్దుచేయు అధికారమున్నది, కా- ని- వర్గపు అధిపతిని సభాపతి [ప్రెసిడెంటు] అనియందురు అతడు అలంకార పురుషుడుకాడు. అతడు ఇంచుమించు నిరంకుశుడు. అతడుకాంగ్రెసుకు బద్ధుడుకాడు. అతడు నాలుగేండ్లవరకు రాజాధిరాజువలె పరిపాలన చేయును- తర్వాత గద్దెదిగవలెను. అప్పుడు సభాపతి యెన్నికలు కొత్తగా జరుగును. పూర్వపుసభాపతి మరల అభ్యర్థిగా నిలబడవచ్చును అతని నాలుగేండ్ల పరిపాలనము ప్రజాబాహుళ్యానికి నచ్చినదైతే వారు మరల అతన్నే యెన్నుకోవచ్చును. ఒకేవ్యక్తి యెన్నిమారులభ్యర్థుడుగా ఉండవచ్చుననేది ఈనాటి ముఖ్యప్రశ్నమైపోయినది పూర్వమునుండియు ఒకేవ్యక్తి రెండుమారులకంటే ఎక్కువకాలం అభ్యర్థుడుగానుండు నాచారము లేదు. ఒకమారు ఒకసభాపతిని మూడవమారు ఎన్నుకొనుటకై ప్రజలు త్సాహించూపగా ఇది శాశ్వతం గుత్తావలె రాజరికంవలె పరిణమించుతుంది. కాన ఒకేసభాపతి రెండుమారులకంటె [౮ ఏండ్లకంటె] ఎక్కువకాలము పనిచేయరాదుఅనిఅతడుమహాత్యాగబుద్ధితో చెప్పి ప్రక్కకు తొలగిపోయెను. కానిఇప్పుడు సభాపతిగా నున్న రూజువెల్టుగారు ఇంతవరకు మూడుమారులు సభాపతిగా నిలబడి ఎన్నికలను పొందినాడు ౧౨ ఏండ్లకాలము ఏలినాడు. ౮ ఏండ్లు ఏలిన తర్వాత మూడవ తడవ నిలబడగా చాలామంది ఆక్షేపించిరి. కాని వారు నిలబడితీరిరి. గెలిచితీరిరి. ఇప్పుడు నాల్గవమారుకుకూడా సిద్ధపడినట్లు సూచనలు ద్రావిడప్రాణాయామ పద్ధతిపై పత్రికలలో వెల్లడియగుచున్నది."ఏమండీ అమెరికాజనులారామీ రేమైనా రాజరికమును స్థాపింపనెంచినారా? ఓకేవ్యక్తిని సనాతనాచారవిరుద్ధముగా సభాపతిని చేసినారు. మరల చేయనున్నారామేమి" అని యిప్పుడే వెండల్ విల్కీగారన్నారు. వారీతడవ సభాపతిపదవికి నిలిచినారు.

అమెరికాలో రెండు రాజకీయ కక్షలున్నవి. ఒకటి డెమోక్రసీ కక్ష. రెండవది రిపబ్లికు కక్ష. పదాలయర్థమెట్టిదైనాసరే రెండుకక్షలున్నవి. మొదటి కక్షలో రూజువెల్టుగారు చేరినారు. రెండవకక్షలో విల్కీచేరినారు ఇప్పుడు రెండుకక్షలు ఇంచు మించు సమాన బలాలలో కనబడుచున్నవి. ఇక మూడు నెలలతర్వాత ఎన్నికలు ప్రారంభమగును. అప్పుడుకాని ఏకక్ష కెంత బలమున్నదో తెలియరాదు. అమెరికాలో అంతా స్వర్గతుల్యమని తలపరాదు. మనవలెనే వారున్నూ మనుష్యులే. మనకంటే వారికి ద్రవ్యాశ యెక్కువ. వారినాణెమును డాలర్ అంటారు- ఒక డాలర్ ఇంచుమించు మన ౩ హాలీ రూపాయిలకు మారును. డాలర్ ప్రాధాన్యముకల దేశముకాన అమెరికా డాలర్ సామ్రాజ్యమని విమర్శకులందురు. ప్రపంచమంతటనుజనులసమిష్టి ఆదాయములో భారతదేశము ఏవిధముగా దరిద్రాతిదరిద్రమైయున్నదో అమెరికా అట్లే ధనికాతిధనికమైయున్నదనియెరుగవలెను. ఎన్నికల అదావుడి ప్రారంభమైనది. ఓట్లకు (ఛందకములకు)గాను ఒక్కొక్క కక్ష కొన్నినూర్లకోట్ల డాలర్లను వ్యయముచేయనని వినేవరకు అదెట్టి గడబిడనో మనం కొంత ఊహించుకొనవచ్చును.

సభాపతి సేనానాయకుడుగా పనిచేయును. అధికారులను నియోగించును- నిందితులకు క్షమాపణయిచ్చును- విదేశాలతో యుద్ధాలు ప్రకటించును లేదా సంధిచేసుకొనును, అతనికి ౧౦ మంత్రులు సహాయకులుగా ఉందురు. కాని వారికి పలుకుబడిలేదు. అయినా వారు మన "గౌరవనీయులుగాను, దేశారాధకులుగాను" వైస్రాయిగారిచే పర్ణితులైన వైస్రాయి మంత్రివర్గముకంటే కాస్త మేలైనవారే! సెనేటుకున్నూ ప్రజాప్రతినిధి సభకున్నూ సభ్యులైన ప్రతిసభ్యునికిన్ని సంవత్సరానికి ౧౦,౦౦౦ డాలర్లజీతము, ప్రయాణపుబత్తెంయిత్తురు. కా-ని-వర్గానికికాంగ్రెసుకు వివాదాలు పడితే న్యాయస్థానము తీర్పుచెప్పును. న్యాయస్థానానికి సంపూర్ణ స్వాతంత్ర్యముకలదు. అమెరికాలోని ప్రతిసంస్థానమున్నూ స్వతంత్రమైనది(autonomous) కాంగ్రెసువారు కా-ని-వర్గచర్యలను నిరసించినవారైతే మూడింట రెండుభాగాల ఛందకాలతో తమ అసమ్మతిని తెలుపవచ్చును. అప్పుడు కా-ని వర్గమువారుతలయొగ్గుదురు. మొత్తానికి అమెరికా రాజ్యాంగపద్ధతి ఒక విచిత్రపద్ధతిగానున్నది. ఈ సంవత్సరము నవంబరునెలవరకు అంతా తేలిపోవును. ఏకక్ష అధికారములోనికి వచ్చును. ఎవరభ్యర్థులగుదురు అనువిషయములు తేలిపోవును. రిపబ్లికుపార్టీవారు సర్వ ప్రపంచముతో అందు ముఖ్యముగా ఏషియాఖండమందలి స్వాతంత్ర్యరహిత దేశాలతో కాస్తయెక్కువగా సానుభూతి చూపువారుగా కనిపించుచున్నారు. సభాపతి యెన్నికలలో ఏమేమి తమాషాలు జరుగుచుండునో పై విషయాలను దృష్టిలో నుంచుకొని ముందువచ్చు నెలలలోని వార్తలను ప్రజలు గమనించు చుండగలరు.

౩ లక్షల బెంగాలీలు కూటికై తిరుగుచున్నారు

బొంబాయి శాసనసభలో, ఆర్థికశాఖామంత్రి ముఖర్జీగారు మాట్లాడుచు, ౩లక్షలమంది బెంగాలీలు యింకా ఆసాములో, కూటికొరకు, భూముల కొరకు తిరుగుచున్నారన్నవిషయానికి ప్రభుత్వము వారివద్ద ఏమిఆధారము లేవని. కాని కొన్నాళ్ళ క్రిందటమాత్రము కొంతమంది బెంగాలీలభూముల ఉపయోగార్థమై ఆసాముపరిహద్దుల్లోకి వెళ్లినట్లున్న ఆసంగతితెలిసి బెంగాలు ప్రభుత్వమువారు వారిని తమతమగ్రామములకుపోవుటకేర్పాట్లుచేసినారని, అసాముప్రభుత్వమువారు గూడా వారిని తమరాష్ట్రములోనికి రాకుండా తిరుగగొట్టినారని తెలిపెను.

౧౨౫ ఏండ్ల యువకుడు

భూపాలుకు ౧౦ మైళ్ళదూరమున నూర్ గంజు అనే గ్రామంలో హజీగులాంముహమ్మద్ అనే ఆయనఉన్నారు ఇతనికిప్పుడు ౧౨౫ సంవత్సరముల వయస్సు భోపాల్ సంస్థానంలో పోలీసుపని చేసి ౭౫సంవత్సరాలక్రిందట పింఛను పుచ్చుకొన్నాడు. ప్రస్తుతము ఒక పెద్దభూస్వామిగయున్నాడు. యీయన పదిపెండ్లిండ్లు చేసుకొన్నాడు. ఇంతవరకు ౩౫మంది బిడ్డలు పుట్టి ప్రస్తుతము ౧౮మంది సజీవులైయున్నారు పెద్దకుమారుండి వయస్సు ౮౩సంవత్సరములు కనిష్టపుత్రుండి వయస్సు ౧౫ఏండ్లు, ప్రస్తుతము యిద్దరుభార్యలున్నారు.

తనజీవితములో ఏడుగురు భోపాలు ప్రభువులను చూచానన్న, అర్ధణాకు శేరు గోధుమలు, అణాకు శేరు మాంసము అమ్మినరోజులు గూడ అతనికి జ్ఞాపకమున్నవట.

బెంగాలుకు క్షామ ప్రళయము రానున్నది

బెంగాలు ఆహారసమస్యను అతిశ్రామముఖ్యతతో జాగ్రత్తగాచేపట్టకపోయినట్లయితే ఆ ప్రదేశమునకు యిదివరకుకంటెమించిన ప్రళయక్షామము రానున్నదని క్షామనివారణసంఘాలవారంతా ఏకాభిప్రాయమిచ్చియున్నా, క్షామపీడితమైనబెంగాల్ నంతా విభాగాలుచేసి. స్వార్థరహితులై విద్యార్థుల సహాయముతో పని తీసుకొన్ననేగాని యీ పని సఫలముకాజాలదని, జన్మభూమి క్షామనివారణసమితికి అధ్యక్షులైన అమృత్ లాల్ సేఠ్ గారు హెచ్చరించారు.

బొమ్మలాటకు ప్రభుత్వాజ్ఞ చెల్లదట!

ఖమ్మంతాలూకా కోదుమూరు గ్రామంలో కొందరు బొమ్మలాటవాండ్లు ప్రభుత్వమువారిఅజ్ఞను పొంది ౨౭-౨-౪౩ ఫశలీరాత్రి బొమ్మలు ఆడించుచుండగా, ఆగ్రామాధికారులు ప్రభుత్వ యిజాజతులున్నప్పటికి మా గ్రామయిజాజతు లేనిది బొమ్మలు ఆడించుటకు వీలులేదని దుర్భాషలాడుచు ఆటఆపివేయించినారు ఈ దౌర్జన్యాన్ని సహించలేని కొందరుయువకులు గ్రామాధికారులను తగుశిక్షమునకర్హి ఆట శాంతముగా ముగింపుచేయించిరి.

ఇట్లు ఒక గ్రామస్థుడు.

మ. ఘ. వ. నిజాము ప్రభువుగారి సందేశము

గురువారము ఢిల్లీ, హైదరాబాదు రేడియో కేంద్రములనుండి మ, ఘ.వ.శ్రీనిజాంప్రభుత్వకార్యనిర్వాహక వర్గాధ్యక్షులు జపాను ఆక్రమితదేశములలో నున్న భారతీయులకు మ. ఘ వ. శ్రీ నిజాం ప్రభువరేణ్యుల ఈక్రిందిసందేశమునువినిపించిరి:— "మ,ఘ,వ, శ్రీనిజాం ప్రభువరేణ్యులచే ఆజ్ఞాపితుడనై మీకు ఈసందేశమును చదివి వినిపించుభాగ్యమునకు గర్వించుచున్నాను, శ్రీవారి సందేశమిది - ఇప్పుడు జపానీయులచే ఆక్రమింపబడిన దేశములలో దురదృష్టవశమున్నున్న భారతీయులను ముస్లిములను నా సమస్తదేశీయులను నేనిరోజు సంబోధించుచున్నాను. "ఐరోపాలో ప్రారంభమైన యుద్ధము ప్రారంభమగునప్పటికి ఈదేశము శాంతిసమృద్ధిని వహించు ఒక ప్రాచీనవాగికి తగిన వర్తక వ్యాపారములు, వ్యవసాయ పరిశ్రమలు మున్నగు వృత్తులతో నిమగ్నమై యుండెనవట మీఅందరకు తెలిసినదే. రాజ్యములందును రాష్ట్రములందును పునర్నిర్మాణ ప్రణాళికలు, సంస్కరణ ప్రణాళికలు అమలులో పెట్టబడుచున్నవి అటులనే భారతీయరాజ్యాంగ భావికి సంబంధించిన చర్చలు పూర్తికావచ్చెను.

"ఈవిధముగ భారతదేశము ఒక్కుమ్మడి దురాశలచే మిత్రరాజ్యములపై బలవంతముగా తెద్దబడిన ఈయుద్ధమునకు లేశమాత్రము సిద్ధపడియుండలేదు, సఖ్యబంధములు దీర్ఘకాల మైత్రి అన్నిటికంటె ఎక్కువగ నాగరికతకు ఇదియొక పెద్ద అపత్రపడిభావము భారతీయ సంస్థానాధీశులను, ప్రజలనుకూడ యుద్ధమును నడుపుటను గౌరతఖండపు సమస్తసంపదలను ధారపోయుటయను ఒక సంయుక్త ప్రయత్నమునకు నడుముకట్టించినది

అపత్తు మనద్వారమునకు సమీపించెను. రష్యాపై దండు ప్రారంభమాయెను. ఈజిప్టుపై దండయాత్ర, యుద్ధములో ప్రవేశించిన నెటనే జపానుకు కలిగిన పర్యవసానములు అపత్తునున ద్వారమునకు తెచ్చెను అప్పుడు ప్రయత్నము ద్విగుణీకృతమయ్యెను. మనుష్యులు, ధనము, సామగ్రి అపరిమితము చేకూరెను. భారతదేశపుచరిత్రలో గత రెండుశతాబ్దములలో ఎన్నడును లేనిఒక దండయాత్ర సమీపమున ఈదేశమున్నట్లుతోచెను. ఆధునిక యుద్ధపద్ధతిని నడుపుంచి భారతీయరక్షణ మధ్యధరా సముద్రతీరము వెంబడి పసిఫిక్ మహాసముద్రమువరకు సాగియున్నది

మన తయారీ వెంటనే ప్రారంభమాయెను దూరదృష్టికల ప్రభుత్వముయొక్కయు, దేశభక్తిగల భారతీయులయొక్కయు ప్రయత్నములచే భారతదేశము యుద్ధసన్నిద్ధమయ్యెను. నేడు ఈదేశముయొక్క సైనిక, నావిక, వాయుశక్తి ఎక్కువగా ప్రబలినది ఈశక్తిని ధిక్కరించిన శత్రువునకే అపాయము. తన పరిశ్రమయొక్కయు కార్మికశక్తియొక్కయు సహాయముచేతను కూడుంగు తనసైనికులు, నావికులు, వైమానికులు, చూపుచున్న రాజభక్తి శీలను భారతదేశము ఒక గొప్ప రణరంగమై జపానీయు ప్రహారమునుండి వెనుకకు తట్టివేయుటయేగాక విజయపూరితమైన దండయాత్రకు ఇదియొక గొప్పప్రతిభావారముగా గలదు. అందుచే మీరులగు మన సైనికులకు నావికులకు, వైమానికులకు, వారు బ్రిటనునుండి వచ్చినను సామ్రాజ్యమునుండి వచ్చినను, సంయుక్త రాష్ట్ర

(౬ వ పేజీ చూడుము)

గుల్బర్గా తిరుణాళ్లకు రైల్లుపోవు

గుల్బర్గాలో జరుగనున్న శరణబసప్ప తిరుణాళ్ళకు వెళ్ళు యాత్రికులకు మార్గమధ్యలో కొన్ని స్టేషన్లనుండి కొన్నిటికి టిక్కెట్లిచ్చువద్దని జి.ఐ పి. మరియు యం యస్,యం రైల్వేలకు బొంబాయి ప్రభుత్వం ఆజ్ఞలు ప్రసాదించింది. యీ ఆజ్ఞ మార్చి౧నుండి ౧౫వ తేదివరకు వర్తిస్తుంది. టిక్కెట్టు యాత్రలకు పోయ్యేవారుకారని ధ్రువపడిన ప్రయాణీకులనుమాత్రము టిక్కెట్లు పొందగలరు. ఈ ఆజ్ఞ క్రింద సూచించబడిన స్టేషన్లుఅకల్ కోట,బగోడి, దుధ్ని,శోలాపురి, గంగాపూర్, శావళ్గి, గుల్బర్గా, మార్తూర్, షాబాద్ వాడి, నాల్ వార్, యాద్గిరి. యాత్రనుండితిరిగి వెళ్ళువారికిమాత్రము బొంబాయి రాజధానిలోని అన్నిస్టేషన్లు అన్వయిస్తవి.

సరిహద్దునూలాకాలో ఒక తాత్కాలిక ఎన్నికలో కాంగ్రెసుఅభ్యర్థికే పోటీలేకుండ ఎక్కువవచ్చెను.

౧మార్చి ౧౯౪౪ నుండి అమెరికా సైన్యము అస్సాంలోని రైల్వేను తమవశములోనికి తీసుకొంటున్నారు.

గద్వాల వార్తలు

గద్వాల జాతర

ప్రతి సంవత్సరమువలెనే యీసంవత్సరమూ గూడ గద్వాలజాత్ర చాల వైభవముగా జరిగినది. యీసంవత్సరము శ్రీరాజాకృష్ణరాం భూపాల్ రావుబహద్దూరుగారు పరీక్షలుండుటచేరాలేకు కాని శ్రీరాజాబహద్దూర్ వెంకటరామారెడ్డి గారు వచ్చిరి. ఇక్కడచేయబడిన ముఖ్యకార్యముల సన్నితిని శ్రీరాజాబహద్దూరుగారే జరిపిరి. మొదటిదినమున శ్రీవారు ఇక్కడి ప్రదర్శనముయొక్క ప్రారంభోత్సవమును జరిపిరి ఆందులోగల ఖద్దరు స్టాలూ, జంతువులస్టాలును చాలా ప్రశంసించిరి. రెండవదినము నాటకంత్రము యిక్కడిఅటలను ఉంచి బహుమతులను పంచిపెట్టిరి. తర్వాతఆల్పా హారవిందులోగూడ సన్మానించి, మూడవదినము యెద్దుల ప్రదర్శనములో గెలిచియెద్దులకు బహుమానములు పంచిపెట్టిరి.

గద్వాలలో రెడ్డిహాస్టల్

గద్వాలలో హైస్కూలు లను కనుక చాలా మంది రెడ్డివిద్యార్థులు చదువుకొనుటకు వచ్చుచున్నారు. కాని వారికి భోజనసౌకర్యములు లేనందున త్వరలో జబ్బులపడి చదువు చాలించుకొని వెళ్ళుచున్నారు. శ్రీరాజాబహద్దూరు వెంకటరామారెడ్డిగారు గద్వాలకువచ్చినప్పుడు యీకష్టముల నివారణకొరకై స్థానికరెడ్లను యిక్కడ ఒక్క రెడ్డి హాస్టలు కట్టుడని ప్రోత్సహించి వెళ్ళిరి. తదాజ్ఞానుసారము ఇక్కడ ఒక రెడ్డిహాస్టలుయేర్పాటుకాబడి, ఫాల్గుణశుద్ధ నవమిదినమున దాని ప్రారంభోత్సవము జరిపెదరు. దీని కార్యనిర్వాహకవర్గము నకు అధ్యక్షులు రాజా కృష్ణా సర్వారెడ్డిగారు, కార్యదర్శి నరసారెడ్డిగారు సహాయకార్యదర్శి, నారాయణరెడ్డిగారు మున్సిపు శేషిరెడ్డిగారు కోశాధ్యక్షులు. శ్రీ పటేల్ వెంకటరెడ్డిగారు తదితర ౧౨మంది సభ్యులు.

విద్యుత్తు

రెండునెలలనుండి యిక్కడ విద్యుత్తు మూతపడియుండెను. యిప్పుడుమరల పనిచేయుచున్నది. అందువలన పబ్లిసుపార్కులో సినీమాగూడా బాగుగ వినబడుచున్నది.

భువనగిరి

౨౬—౫—౫౩ తేది నల్లగొండజిల్లా కార్యకర్తయగు శ్రీరామచంద్రారెడ్డిగారిపై మోపబడిన కేసులు భువనగిరి న్యాయస్థానమునందు నడపబడినవి వాజ్మూలము లను తిరిగి ౯—౬—౫౩ తేదినాడుగైకొనుటకు తేదిమార్చబడినది. భువనగిరము ఖ్యాస్థానము వదలి అనుమతిగైకొనక ఎచ్చటికి వెళ్ళగూడదని ఇంతవరకు వారిపై నిర్బంధముండెను. అట్టినిర్బంధమును న్యాయాధిపతి వారిపైనుండి తొలగించినారు కొలనుపాక జాగీరుకుమాత్రము వాజ్మూలములు పూర్తిగా గైకొనబడువరకు పోగూడదని నిషేధము మాత్రముగలదు. మాల్వి హఫీజసాహెబుగారు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారిరువురు నిందితుని పక్షమున పనిచేయుచున్నారు.

కాలమానము

స్వ. వి. సిరిసిల్ల ౨౮—౫ ౫౩

ఈ రమురోజులక్రితము కుంభవర్షము కురిసి తాలూకాలోని కొన్ని గ్రామాదుల చెట్లు విరిగిపడినవి. మానేరునది ప్రవహించుటచే చాలచెర్వులు జలాధారముకు సహాయపడినదికాని రోగములకు హేతువు.

ఘనపురములో శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారు పరమపదించిన వార్త తెలిసి ఇచటిపౌరులలో విషాదము కలిగినది. స్థానిక ధాన్యగిర్నీలు ఇతర కర్మాగారములు. దుకాణములన్నీ సంతాపచిహ్నముగ మూయబడినవి సాయంత్రం స్థానికవర్తకులు, పౌరులుఅంతా గ్రంథాలయములోచేరి, తమసంతాపమును వెలిబుచ్చుటకు సభజరిపినారు.

.. . ..

శ్రీమతి కస్తూరిబాయిగాంధి మరణమునకు నగరపౌరులు దుఃఖించుచు, విషాదసూచకముగా హిందూ, ముస్లిము దుకాణములన్నియు మూయబడెను. సాయంత్రం గం రనుండి ఎదిరెనారాయణగారిదుకాణపు ఆవరణమున శ్రీయుత హరికిషన్ గారి అధ్యక్షతలో పౌరులసమావేశమై కీర్తిశేషురాలి ఆత్మశాంతికై ఈశ్వరుని ప్రార్థించిరి

అంతరంగిక ప్రీతివిందులు

(స్వ. విలేఖరి) సికింద్రాబాదు ఫిబ్రవరి ౨౨. ఈమధ్య సికింద్రాబాదు మున్సూరుకాపువర్గాల్లో ప్రతివారము (పెళ్ళిపుత్రికం కాబట్టి) ప్రీతివిందు లేర్పాటుచేస్తున్నారు. వీటిలో ముఖ్యంగాధనికులే పాల్గొంటారట. సాంఘికవిషయాల్లో మధ్యతరగతివారికెవిధమైన సౌకర్యాలుకలుగటాని అవకాశం లేకుండా చెయ్యాలని వీరిఉద్దేశ్యములు బయటపడుతున్నై, కాని యీ విందుల కాహ్వానాలు హైదరాబాదుకు గూడ ప్రస్తుతమందజేయుబడుతున్నవి. శ్రీ మిర్యాల లక్ష్మీనర్సయ్య, కిసరి సత్తెయ్య తంగి సాంబయ్య ఎర్రం సత్యనారాయణగార్లకు ఆహ్వానాలు వస్తే, వొకటివారు తప్ప మిగతా ఎవ్వరు పోలేదని తెలుస్తున్నది. ఈ లక్షణాలు చూచి మధ్యతరగతి మున్సూరుకాపులు తమకేమి చిక్కులు రానున్నవోనని బెంగపడుతున్నారు.

సంతాపసభ

శ్రీ ఆంధ్ర బాలసంఘమువారు నేటిసాయంత్రము శ్రీ కనిపెట్టి సుబ్బారావువకీలుగారి అధ్యక్షతలో శ్రీమతి, కస్తూరిబాయి గాంధీగారిసంతాపసభ జరిపిరి. ప్రార్థనానంతరము అధ్యక్షులవారు రాజకీయవిషయములలో జోక్యము కలిగించుకోకుండా ఉపన్యసించుటకై సభవారిని హెచ్చరించిరి. నారాయణరావు వకీలుగారు ఏగూటిఅప్పగారు, కోటకొండ సిద్ధలింగప్పగారు సంతాపము వెలిబుచ్చుచు మాట్లాడిరి శ్రీ ఏ. చెన్నకేశవులు సంతాపతీర్మానమును ప్రతిపాదించిరి

శ్రీమతి కస్తూరిబాయి స్మారకచిన్నముగా గోదినపల్లెయందు హరిజనసేవక సంఘము స్థాపింపబడి "కస్తూరిబాయి స్మారక పాఠశాల" అనుపేరుతో ఒకబడిని స్థాపించ తీర్మానించిరి. శ్రీమతి కస్తూరిబాయిగారి ఆత్మశాంతికై ప్రార్థన జరిపి అన తరువాత మంతుని దేవాలయములో హరిజనసేవకసంఘ ఎన్నికలు జరిగి ఖమ్మం హరిజనసేవకసంఘ కార్యదర్శి యెల్లాప్రగడ కృష్ణమూర్తిగారు కూడా యీసమావేశములో పాల్గొనిరి శ్రీయుత చావా వెంకటకోటయ్యగారు స ఘమునకు నడుపనున్న పాఠశాలకొరకు స వారు అయిదువందల రూపాయీల విలువగల స్థలము యిల్లు దానపూర్వకముగా యిచ్చుటకు వాగ్దానము చేసినారు సంఘ ఎన్నికలు జరిగెను

... ...

కస్తూరిబాయిగారినిగూర్చిన సంతాపసభలో బాగ్దోలిలో కపిలగాంధ్యాసుగారు ఉపన్యాసమునిచ్చినతర్వాత పోలీసువారు గ్రహాణం (అరెస్టు) చేసినారు,

ఆగస్టునెలనుండి పత్తాలేకుండా దాగియుండిన గోపాల్ భణకరేవారిని సూరతులో గ్రహాణం చేసినారు,

* *

అహమ్మదాబాదులో స్వాతంత్ర్యదినమునాడు ఉత్సవంలో పాల్గొన్నందుకు ఇద్దరికి జెయిలుశిక్ష యిచ్చినారు,

*

గోలకొండపత్రికను గురించి ప్రశంస

మనరాష్ట్రములో ఆర్థిక సాంఘిక రాజకీయము లను తెలిసికొనటలో మనము చాల వెనుకవున్నాము కారణమేమంటే! మాతృభాషయగు తెలుగులో పూర్తిజ్ఞానము లేకపోవుటయే!! దానికిఅనేక కారణములువుంటున్నవి. (౧) రాష్ట్రీయ విద్యాపీఠములో మాతృభాషకు స్థానములేకుండుట (౨) అనాదినుండి మహమ్మదీయ మతాచారములతోను, భాష, వ్యవహారములతోను సంబంధము కలిగి మనజీవనప్రతిపత్తులను వారిహస్తగతముచేసి, ఇక్కడి తెలుగును మల్కీయగు వుర్దూభాషలో సమ్మేళనచేసి పలుకుచుండుట (౩) విద్యావ్యాప్తికి బువాములనదగు, గ్రంథాలయాలు, ముఖ్యముగా పట్టణపరిసరములలోన, జిల్లా, తాలూకాకేంద్రములలో తప్ప, గ్రామాదులలో మచ్చుకైనలేకుండుట (౪) గంథాలయములలో పాటునిర్మాతలు గాని, ప్రకాశకులు, పాఠకులు గాని విశేష తెలుగు పత్రికలకు ప్రాముఖ్యతనిచ్చి మనరాష్ట్రీయమొక్కపత్రిక యగు గోలకొండపత్రికను విశ్వసించక పోవుట యీమొదలైనకారణములబట్టి మనసాంప్రదాయక స్వాతంత్రములను గోల్పోవుటయు, విదేశనీతినియమాలనువేనోళ్ళశ్లాఘించిబానిసలైపోవుటయు కలుగుచున్నది. ఒకవేళ మన పూర్వోభివృద్ధి విదేశనీతి నియమాలమీద ఆధారపడి వుండుదంటే, ముందు మనపడిపోయినభాషపవిత్రమును సాంఘికవ్యవసను యథాస్థానములోకి తీసుకరావలసియుండును దీనికిగాను రాష్ట్రములోని గ్రామములలో ప్రతిపౌరునుసహజమైన తెలుగునే వుచ్ఛరించుచుండవలెను జీర్ణించిన తెలుగును పునరుద్ధరించుటకుగా గ్రామలలో గ్రంథాలయములు నిర్మాణముకావలెను యీ నిర్మాణములకు తగిన అవకాశములు లేకుంటే కనీసమైన గోలకొండ పత్రికను రాష్ట్రీయప్రతిపౌరుడు ఆమోదించి తెప్పించుచుండవలెను. మనరాష్ట్రములో యెన్నోగ్రామములు గోలకొండపత్రిక పఠనమైనలేక విద్యావిజ్ఞానములో జడత్వము దాల్చినవి. యిందువలన బ్రిటిషు ఆంధ్రులు మన ఆంధ్రులతో ప్రతివిషయములో పోటీనిల్చి మనరాష్ట్రములో మనహక్కులనువారు పొందుచున్నారు యీ చర్యను ముఖ్యముగా మనము గ్రహించవలెను.

వార్తపత్రికలలో విశేష ఆంధ్రపత్రిక తినస్థానమునకు యింతవృద్ధి నిచ్చుచున్నదో అంతకన్న యెక్కువవృద్ధియిచ్చుటకు గోలకొండపత్రిక సామర్థ్యముకలిగియున్నది. యిదుసముఖ్యముగా మనరాష్ట్రఆంధ్రభాషాశేషముగ్ను మూలకందమనదగు గోలకొండపత్రికను చాలకాలముగా, యేకాధ్యరగా నడిపించుచూ, మనలను విజ్ఞానపథంలోకి తెచ్చుచున్న శ్రీయుత సురవరం ప్రతాపరెడ్డిగార్కి మనమందరము కృతజ్ఞులము. యీ విదేశపత్రికలకన్న గ్రంథాలయములలో గోలకొండపత్రికకేయెక్కువ ప్రాముఖ్యతనీయవలెను. యీ పత్రికను, అర్థవారపత్రికకు బదులుగా దినపత్రికజేయుటకు మనమందరమున్నూ మనరాష్ట్రీయు ఆంధ్రోద్యము ప్రముఖులందరున్నూ ప్రోత్సహించి తగిన కృషిచేయుటకు సోదరులనుకోరుతున్నాను,

మల్లారెడ్డి- ముస్తాజిపు,

ధర్మారం తా॥ మెదకు

చందాదారులకు సూచన

మాకార్యాలయమునకు ఫిర్యాదులు ఉత్తరములు వ్రాసేవారు తమ చందా నంబరు లేక రూపాయిలు చెల్లించిన తేది తెలుపవలెను. అట్టివారికే జవాబు వ్రాయబడును మా జవాబు కోరువారు జవాబుకార్డుగాని స్టాంపులుగాని పంపినచో జవాబు వ్రాయబడును. తమ చిరునామాలు సరిగాను విడి విడిగాను వ్రాయండి.

ఇట్లు

మేనేజరు గోలకొండపత్రిక

ఇతరగోళాలలో జీవావకాశాలు—

ఆచార్య శ్రీరామాద సత్యనారాయణగారు ఎం. యస్సి.

[హైదరాబాదు రేడియోలో ఈ యుపన్యాసము నిచ్చినారు. దీనిని ప్రచురించుటకు అనుమతించిన రేడియో కార్యాలయంవారికి మా కృతజ్ఞతావందనములు. గో. ప.]

భూమి సూర్యకుటుంబమునకు చెందిన నవగ్రహములలో ఒకటి. భూమికి చంద్రుడు ఉపగ్రహము, ఇట్టి మిగిలిన గ్రహములకును ఉపగ్రహాలున్నాయి. సూర్యుడు ఇలాంటి యిటువంటి కొన్ని కోట్ల నక్షత్రాలుగల Galaxyలో ఒక సాధారణ నక్షత్రము. విశ్వంలో ఇప్పటివరకు కనుగొనబడిన సూర్యునిలాంటివి Raugr లోనే ఇటువంటివి కొన్ని కోట్ల Galaxya చిన్నవి. అయితే భూమిపైన మనుష్యులున్నారు, జంతువులున్నాయి, వృక్షజాలములున్నాయి కదా యీవిశ్వంలో ఇంకా ఏదైన గోళంలోకూడ ఇటువంటివే ప్రాణులేమైనా ఉన్నాయా అను ప్రశ్న కొందరికి కల్గవచ్చును. ఈ విషయాన్నిగురించి కొంచెం యీరోజుల్లో ఆలోచిద్దాం భూమిపైనున్న ప్రాణులన్నీ భూమిమీద ఉన్న పరిస్థితులకు అనుకూలంగా అలవాట్లు పడివున్నాయి. అంటే ఇప్పుడు భూమిమీద ప్రాణవాయువున్నది. కాని మనము oxygen ను పీల్చి దానిని ఉపయోగించుటకు వీలైన యేర్పాటు కలిగియున్నాము. గాలిలో ఇప్పుడు ఉన్నదానికంటె Oxygen పాలు ఎక్కువయినా తక్కువైనా మనము ఉక్కిరిబిక్కిరి అవుతాము. దీనినిబట్టి గాలిలో Oxygen ఇంతకంటె కాని తక్కువగాని ఉండవని నిర్ధారణచేయవచ్చును. చూడండి, చేపలకు కావలసిన Oxygen అవసరం. కాని దానినిసేకరించే పద్ధతి వేరు. అయినా కొన్నివిషయాలను మాత్రం స్థిరంగ మనము ఏర్పరచుకోగలము. అవి ఏమిటంటే అసలు ప్రాణవాయువు లేనిచోట మాత్రం జీవకోటి బ్రతుకుట దుర్లభము. నీళ్లుకూడా ఉండితీరాలి. మరీ ఎక్కువవేడి అతిచలి ఉన్నచోట్లకూడ జీవించుట అసాధ్యం వది కొన్ని మొదలగువర్తనాలను కొన్నిరోజులు Liquid air లో ఉంచినారు వాటికూడ అనగ ౨౦౦ డిగ్రీలు చలిలో కొంతకాలం ఉన్నతర్వాత అవి మొలకెత్తాయి కాని 300 డిగ్రీలు వేడియున్న నీటిలో పదినిముషాలు ఉంచిన తరువాత అవి మొలకెత్తలేదని Sir జగదీశచంద్రబోసుగారు కనిపెట్టినారు. అంతెక్కువచలిని భరించడంకంటె వేడిని భరించడమే ప్రాణులకు దుర్లభమని తెలుస్తుంది ఇంకోవిషయం

మనం శాస్త్రజ్ఞానంతో మిగిలిన గోళాలలో జీవజంతువులు బ్రతికివుండుటకు పరిస్థితులు సాగా ఉన్నాయా లేదాయనిమాత్రమే కనుక్కోగలము. కాని అపరిస్థితి ఉన్నట్లయితే తప్పక జీవజంతువులు ఉండితీరుతాయా అనేవిషయాన్నిగురించి మాత్రం ఏమిచెప్పలేము, ప్రాణులు పుట్టి నివసించి వృద్ధిపొందుటకు తగినపరిస్థితు లేర్పడగానే ప్రాణము ఉద్భవించితీరుతుందా? లేక ప్రాణోత్పత్తికి ఇంకా ఏమైనా ప్రత్యేకపరిస్థితులుండాలా? అనే విషయాన్నిగురించి ఇప్పటిదాకనున్న శాస్త్రజ్ఞానమంతాకూడ ఏమిచెప్పలేదు. అసలు ప్రాణోత్పత్తి భూమిమీద ఎప్పుడయింది, ఎట్లాఅయింది మనకేమి తెలియదు! తెలుసుకోడానికి అవకాశాలు ప్రస్తుతం ఏమిన్నీ కనుపించవు. మొట్టమొదట చిన్నజంతువులు తరువాత పెద్దజంతువులు, తరువాతకాలక్రమాన జంతువులలో అభివృద్ధికి వచ్చినవి. లేక Darwin గారిసిద్ధాంతప్రకారం ఒకరకమైన జంతువే కాలానుసారంగా ఇతరరకంగా మారినదనిగాని ఇంకా ఇటువంటివే ఏమేమో చెప్పడానికి ఆధారాలుండేవున్నాయి. కాని అన్నిటికంటె మూలమైన Ultimate unit Cell ఒకటి యున్నప్పటికున్ను అదే చచ్చిపోయినప్పటికున్ను దానిలో ఏమార్పు కలుగుతున్నదో ఆ తేడాయేమిటో దానిగురించిమాత్రం మనకు ఏ, న, మాత్రము కూడ తెలియదు. ఇక్కడనున్నదాని శాస్త్రజ్ఞానమంతా నిరూపించలేదు.

నవగ్రహాలు ఎలాగో సూర్యునిచుట్టూ యేర్పడినప్పుడు నిర్ణయించినదానికి నిదర్శనాలున్నాయి. అలా ఉద్భవించినప్పుడు అవి చల్లబడడం మొదలుపెట్టి మొదట పైపొరమాత్రం గట్టిపడ్డది. అప్పుడు పలువిధములైన వాయువులు ఉదయించేవి. ఆ దశలో ప్రాణవాయువు ఉండదు. కాని బొగ్గుపులుసు వాయువు మాత్రం చాలావుండేవుండేది. ఈ పరిస్థితుల్లో ఎలాగో మొదటిప్రాణోత్పత్తం భూమిమీద జరిగి ఉండాలి ఆదిలాలా కొద్దికాలానికే దిన సాచుమొక్కలు వృక్షజాతికి చెందిఉంటుంది వృక్షజాతికిచేసేమేమిటంటే అవి సూర్యరశ్మి సహాయంతో బొగ్గుపులుసు వాయువును సంగ్రహించి అందులో బొగ్గును ఉంచుకొని ప్రాణవాయువును విడచిపెడతాయి జంతుజాలమేమో ప్రాణవాయువును పీల్చి బొగ్గుపులుసు వాయువును విడిచిపెడతాయి ఇలాకాబట్టే భూమిపైన ఉన్న గాలిలో ప్రాణవాయువుయొక్క పాలు ఎక్కువ తక్కువకాకుండా ఒకేరీతిగా నిలిచి ఉంది.

భూమి సూర్యునినుండి మూడవదిగా చూచిన చో మూడవగ్రహము. ఇది సూర్యమండలమునుండి రెండుకోట్లసంవత్సరాల క్రితం వేరైనా, అన్నిటికంటె పురాతనమైనరాళ్ళు ౧౬౦ కోట్ల సంవత్సరాలవి. ఈ కాలంలోనే నీటిలోనివసించే చిన్నచిన్న జంతుజాలము ఉద్భవించింది. ౫౦కోట్లు సంవత్సరాల క్రిందటపుట్టినవున్ను, ౨౦కోట్లు సంవత్సరాల క్రితం మొదటిచేప జాతులున్ను, రెండుకోట్ల సంవత్సరాల క్రితం కోతిజాతులున్ను, ఒండుకోట్ల సంవత్సరాల క్రిందటమాత్రమే మనుష్యజాతిన్ని ఉద్భవించినట్లు మనము నిర్ధారణ చేసి చెప్పుటకు అవకాశాలున్నాయి.

నవగ్రహాల్లో సూర్యునికి దగ్గరగాఉన్నది. బుధుడు అని మనవు సూచికంటె చాలాతక్కువ కనుక దీని ఆకర్షణశక్తికూడ చాలాతక్కువే అందుచేత దీనికూడ Atmosphere ఏమిన్నీలేదు భూమి ౨౪గంటలకొక మారుతనచుట్టూతిరుగడ చేత రాత్రిపగళ్ళు ఏర్పడుతున్నాయి. ఇలాబుధగ్రహం తిరగదు. అందుచేత దాని ఒకప్రక్క ఎప్పుడూ సూర్యునివైపునూ, రెండవవైపెప్పుడూ రాత్రిగానూ ఉంటుంది సూర్యునివైపుగావున్నవైపు సీసం తగరం కరిగేటంతవేడి ఉంటుంది. అటువైపు ఏజీవజంతువుగాని, చెట్టుచేమగాని ఉండేఅవకాశంలేదు. రెండవవైపు సదా రాత్రి, చాలచల్లగా ఉంటుంది. అటుకూడ బ్రతికేఅవకాశాలు లేవు భూమికిమ్రుపక్కలాఉన్నశుక్రుడు, అంగారకుడు. మాత్రం కొంతవరకు అవకాశమిస్తున్నాయి శుక్రగ్రహంలో భూమియొక్క వాయుగోళంకంటె చాలా ఎక్కువబొగ్గుపులుసు వాయువుండి అందులో నీటిఆవిరికూడా ఉండి దట్టమైన మహాదట్టమైన వాయుగోళం ఉండబట్టి అందులోపలేమీ మనకు కనిపించదు, అయితే ప్రాణవాయువు మాత్రం ఎక్కడాఉన్నట్లుకనిపించదు. భూమిమీద ఉన్న Oxygen కు కారణం వృక్షజాలమని తెలుసుకున్నాంగనుక శుక్రగ్రహంలో వృక్షజాలంగాని ఉండాంతలేదని తెలుస్తుంది. ఇప్పుడుశుక్రుడున్న స్థితిలో భూమి కోట్లకొలదిసంవత్సరాలక్రితం ఉన్నట్టుండేది. శీతోష్ణపరిస్థితులుమాత్రం జీవజాతులకు అనుకూలంగానేఉన్నాయి, కాన శుక్రగ్రహంలో ప్రాణులుపుట్టలేదు తెలివి చాలకొద్దికాలానికి చెందిన నాచు మొదలగు వృక్షజాలంమాత్రమేయుండి తేలుతుంది.

భూమికిఅవతలవైపున దగ్గరగాఉన్న గ్రహం అంగారకుడు దీనిచుట్టూపలచని వాయుగోళం ఉంది. అందు ప్రాణవాయువుపాలు కూడ బాగాలేదంగ నీళ్ళుకూడ ఉన్నాయి గోళంయొక్క ఉపరిభాగం పరిశీలించుటకు అవకాశాలుండబట్టి భూమిమీద వలెనే దానిలోకూడ కొన్నికాలాల్లో మంచుగడ్డ ధృవప్రదేశాల్లో ఎక్కువగాఉండి కాలానుసారం అదిమిగిలినకాలాల్లో కరిగిపోతుందని కూడ కనిపెట్టారు. Prof lovell అను అమెరికా శాస్త్రజ్ఞుడు పరిశోధనచేసి అంగారకునిలో నీళ్ళు, వాయుగోళము వృక్షజాలములు దానిలోభూమిపైనున్నట్లే ఉన్నవనియు శుక్రుడు ఇప్పుడు ఉన్నాకోట్ల సంవత్సరాలక్రితం భూమిఉన్నస్థితిలోఉన్నది కాన ఇకముందు కోట్లకొలది సంవత్సరాల తరువాత భూమి ఉండబోవుస్థితియందు ఇప్పుడు అంగారకుడు ఉన్నాడనియు, అందు మహాశక్తివంతమైన మహామేధాశక్తిగలనాగరికజాతి నివసించుచున్నదనియు యింకా ఏమేమో కొంత ఊహించి కొంత పరిశోధించి ఒక పుస్తకం Mars as the abode of life అని వ్రాశాడు అది ఈ కాలంలో చా సంచలనముకలిగించింది, కాని ఇప్పుడు Prof. Lovell వ్రాతలను నమ్మువారెవరునన్నారు పగలు ౫౦ డిగ్రీలున్ను రాత్రి ౧౩౦ డిగ్రీలున్నా శీతోష్ణస్థితి మార్పుకావున మనుష్యజాతికి సహించుట దుర్లభం, అయిన అపరిస్థితులకు అలవాటుపడిన ఇతరరకమైన జంతుజాలము లేకపోవుటకు మాత్రం వీలులేదు.

అంగారకునికి అవతల నున్నశని, బృహస్పతులు చాలదట్టమైనవాయు గోళముతో కప్పబడియున్నది అందు H NH3 అమోనియా మహావిషవాయులైన Mars gas లున్నాయి. సూర్యునికి చాలదూరంగాఉండటచేత అచ్చట ఎప్పుడు అతిచల్లగ ఉంటుంది భూమిపైనఉండే ఏప్రాణి అచ్చట బ్రతకలేవు. ఇంకా దూరమున్న Uranus neptune pluto లలో పరిస్థితులు ఇంతకంటె అధ్వాన్నంగఉన్నాయి. అవి సూర్యునికి చాలదూరంలో ఉండబట్టి కొద్దిసూర్యరశ్మిమాత్రమే వాటిమీద పడుతుంది.

సూర్యకుటుంబానికిచెందిన ఉపగ్రహాలల్లో అన్నిటికంటె ముఖ్యమైనది చంద్రుడు చంద్రుని బరువు చాలతక్కువ. అందుచేత దాని ఆకర్షణశక్తి వాయుగోళమును దానిచుట్టునిలిపి ఉంచుటకు చాలదు నీరుగాని, వృక్షజాలముగాని చంద్రునియందు లేనిదని రంగా చెప్పవచ్చు మిగిలినఉపగ్రహాలు ఇంతే సారాంశమేమనగ పూర్తి సూర్యకుటుంబంలో భూమిపైననూ, భూమికిరుప్రక్కలనుండు శుక్ర, అంగారకులపైననూ తప్ప మరెచ్చోటను జీవితావకాశములు లేవు.

నక్షత్రాల ఉపరిభాగముయొక్క వేడిమివేలకు వేలడిగ్రీలు కావున అందు ఏవస్తువుకూడ పరమాణువులుగ విడిపోకుండ ఉండదు. ఇంకా వానిలో జీవావకాశాలెక్కడ అయితే సూర్యునికన్నట్లే కోట్లకొలది నక్షత్రాల్లో కొన్నిటికిగాని, అన్నిటికిగాని. గ్రహఉపగ్రహాలుండి వానిపైన జీవావకాశాలుండవచ్చునా? అనేప్రశ్నమిగులుతుంది. దీనికిజవాబిచ్చుటకుముందు సూర్యునికి యీ నవగ్రహ సంబంధం ఎలాకలిగిందో తెలుసుకోవాలి ఈ గ్రహాలు ఒకప్పుడు సూర్యునియొక్క భాగాలేననుటకు మాత్రం ఏమిసందేహంలేదు. కాని అవి యేకారణంచేత, ఏవిధంగా సూర్యునినుంచి విడదీయబడి ఇప్పుడుఉన్నట్లు గ్రహాలుగా అయినవో తెలియుటలేదు. ప్రస్తుతం యీవిషయాన్నిగురించి ఒప్పుకోనబడుతున్న సిద్ధాంతం Sir James jeenes గారిది. అదేమనగ కోట్లకొలది సంవత్సరాలక్రిందట సూర్యమండలం చాలపెద్దదిగాఉండేది. అప్పుడు ఇకొకనక్షత్రం దానిదగ్గరగాపోవుట ఎలాగో తటస్థించింది. వానిరెండింటియొక్క పరస్పరాకర్షణవలన సూర్యునిను కొంత భాగము చీలిపోయి ఉండగ యీనవగ్రహ ఉపగ్రహాలుగ ఏర్పడింది. jeenes గారి యీసిద్ధాంతం కండొరికేటంతవరకు దీని నిజమెవ్వరికీ తెలియదు. నక్షత్రాల ఇలాదగ్గరగావచ్చి ఒకటికొకటి తాకి పోవుట చాలఅరుదు అందువలన విశ్వంలోఉన్నకోట్లకొలది నక్షత్రాల్లో ఏకొద్దిహాటికి మాత్రమే గ్రహాలుండడానికి వీలవుతుంది. ఈమాటఇంకొకటితో పరిశీలిస్తే చిన్నలోఉండి కొద్దికాలంక్రిందట కనిపెట్టిందేమంటే యీ విశ్వమంతా విశాలం Expand అవుతుంది అంటె నక్షత్రాలమధ్య దూరం ప్రతినిమిషం ఎక్కువవుతున్నది. ఇలాగే కోట్లకొలది సంవత్సరాలకొంగ అవుతున్నట్లయితే ఆకాలంలో నక్షత్రాలపరస్పరదూరం చాలతక్కువైఉండాలి. అప్పుడు రెండునక్షత్రాలు దగ్గరగ వచ్చుటకు చాలఅవకాశాలుండెను యీ లెక్కన విశ్వంలోఉన్ననక్షత్రాలలో ఎన్నిటికో గ్రహాలు ఉండాలి. అందువానిలో కొన్నిటిపైన జీవావకాశాలుండాలి ప్రస్తుతమున్న శాస్త్రజ్ఞానతో ఇలాఊహించడంకంటె ఎక్కువ ఏమీ చేయలేము.

—

బ్రిటీషిండియా మార్వాడీ బజెట్

"వక్కలమీదకూడా పన్ను వేసేకాలం వచ్చింది"

"వంటయింటిపై పన్ను వచ్చినట్లుంది"

"యుద్ధంతర్వాత చావుపన్నులు వస్తవి"

"ఉప్పుపన్ను, టప్పాపన్ను ఎక్కించలేదు

దేవుడా! నీకు ధన్యవాదాలు"

బ్రిటీషిండియా ౧౯౪౪-౪౫ బజెటును ఆర్థికమంత్రియగు రైసమన్ అనే మంత్రిగారు ఢిల్లీ శాసనసభలో ప్రవేశపెట్టినారు ఆయ వ్యయ పట్టికలోని ముఖ్యవిషయా లిట్లున్నవి

సైన్యవ్యయం	౨౭౬	కోట్లు	౬౧	లక్షల రూ॥	
సివిల్ వ్యయము	౮౬	,,	౫౭	,,	
మొత్తము వ్యయము	౩౬౩	,,	౧౮	,,	
ఆదాయంపన్నులమూలాలవల్ల	౨౦౮	.	౯౭	,,	
,, కొత్తపన్నులమూలాన	౨౮	,,	౫౦	,,	
లోటు	౭౮	,,	౨౧	,,	

ఢిల్లీ శాసనసభలో ఆయవ్యయపట్టిక ప్రవేశపెట్టుచూ ఆర్థికమంత్రి కొన్నివిశేషములు నిట్లు ప్రకటించినది —

వ్యవసాయసంబంధంకాని ఆస్తులకంతా యుద్ధానంతరం చావుపన్నులు విధించుటకు పన్నులుతీసుకొనుటకు ౧౦౦౦౦కంటె యెక్కువగా ఆదాయము కలవారికి అధికలాభాల పన్నులలో యిదివరలోని పన్నులకంటే హెచ్చింపుచేసినారు. సుంకములకైన మాటికి ౫౦ ఎక్కువచేసియుండిరి, అది యట్లే యుండును. పొగాకుపైన సారాయిలపైన పరిభాషలో యిదివరలో అయిదవభాగముండినది ఇప్పుడు అర్ధమువరకు ఎక్కువచేసినారు. పొగాకుపన్ను వల్లనే ౧౦ కోట్ల రూపాయల ఆదాయము అంచనావేసినారు. కాఫీ, టీ లమీదపన్ను రూపాయపై ఒక అణానుండి ౩ అణాలు చేయబడినది.

ఈపన్నులపై శాసనసభ్యులు తమతో తామ మాట్లాడుకొనుచున్నప్పుడును అభిప్రాయ ప్రకటనము చేయునప్పుడును తమ తీవ్రాసమ్మతిని వెల్లడించిరి. ఇది జ్యూయిష్ బజెటులాఉన్న దని ఒకరు; దానికి యియ్యకుంటే పన్ను తప్పదని ఒకరు ఆరోగ్యభాగాలపైనకూడా పన్ను వేసినట్లు ప్రభుత్వానికి పట్టిందే అని మరొకరు, దేవుడా, నీకుదండములు ఉప్పుపైన టప్పాపైన పన్ను సర్కారువారువేయలేదని మరొకరు వస్తే పన్ను తీసుకుంటూనున్నది ఈపన్నుగా ఉన్నదేవి మరొకరు యూపట్టిక జోస్యముగానే కాకుండా భయంకరముగా ఉన్నదని యింకొకరు, యుద్ధప్రాంతాలనుండి వారి వచ్చినవారికైన శాస్త్ర అను గహించినారుకాని కష్టపడేదేశీయులను కనికరించలేదని మరొకరు. కాఫీ తేనీటిపైన పన్ను వేసినారు. వంటకాలపై పన్ను వేసి వారన్ను మాటుకదండే! అని మరొకరు విమర్శించినారు.

సరస్వతీ పాకెట్ డిక్షనరి

బజారులోనున్న ఈమాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది కలవారికి సాధారణముగా పెద్దనిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్ళలో చదువు బాలబాలికలకు, ప్రయాణీకులుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిగుల ఉపయోగకరము. పాకెట్టుసైజు. క్లియరుటైపు. 665 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0

వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, ఆర్ వ్రాసేది



డా. జె. సి. ఘోష్, ఎం. ఎ

యఫ్, సి, యస్, (లండన్) యం, సి, యస్, (అమె)

ఆయుర్వేదశాస్త్రి, భాగల్పూర్ కాలేజీలో పూర్వము రసాయనిక శాస్త్రాచార్యులు

ప్రకటన

15-1 1944 నుండి శ్రీనివాస మెడికల్ అండు ఫ్యాన్సిమార్ట్సు రేపల్లె (గుంటూరుజిల్లా) వారిని మద్రాసు రాజధానికంతకు దేశీయసంస్థానములతో సహా మాసోల్ ఏజంట్లుగా ఏర్పాటుచేసినామని సంతోషముతో తెలుపుచున్నాము.

కనుక, మా ప్రోత్సాహకులు, ఏజంట్లు గ్రాహకులు, మాసోల్ ఏజంట్లను యిదివరకుకంటె అధికముగా సహాకారము చేయుదురుగాక యని కోరుచున్నాము

మా ప్రోత్సాహకుల కందరికి వసతిచేయునది యింకాయేమనగా, ప్రస్తుత పరిస్థితుల ననుసరించి యీ క్రింది ఔషధముల వెల యీ క్రిందివిధముగా హెచ్చించినాము

మృతసంజీవని	11 ఔన్సులు	3-0-0	శారిబాదిసరస	8 ఔన్సులు	1-8-0
మృతసంజీవని	22 ,,	5 8-0		16 ,,	2-13-0
చ్యవనప్రాశ	1 సేరు రు 6 అర్ధసేరు రు 3 పావుసేరు 1-8-0			24 ,,	4-2-0

ఇతర ఆసవములు, అరిష్టములు 8 ఔన్సులుబుడ్డి 1 2 0 16 ఔన్సులు 2-0-0 24 ఔన్సులు రు 2-14-0. వీటిలో కర్పూరారిష్ట, దశమూలారిష్ట కస్తూరి, మహాద్రాక్షారిష్ట 6 పంగ పాతవేరవు

సాధనౌషధాలయము

ఢక్కా (బెంగాల్)

ప్రఖ్యాతివహించిన ఆయుర్వేదౌషధాలయము

(౧౧) వ మహాసభ మరియు ఎన్నికలు

జాతీయపక్ష సోదరులారా?

(౧౧)వ ఆంధ్రమహాసభ వార్షికసమావేశము ఈసంవత్సరము ఆపవలెనని కార్యకారిణీసభ వారు, స్థాయీసంఘమునకుచేసిన సిఫారసుపై, కార్యకారిణీ సభ్యులును. కాంగ్రెసు ప్రముఖులునగు శ్రీ రావినారాయణరెడ్డి, బద్దంఎల్లారెడ్డి, ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి ప్రభృతులతో, తమ యసమ్మతిని పత్రికాముఖమున ప్రకటించి తాము బాధ్యతతో సభ్యులైయున్న కార్యకారిణీసభా నిర్ణయమును ధిక్కరించుచు, కార్యకర్తలను, దేశీయులను, కార్యకారిణీసభపైనను, నిర్ణయముపైనను, తిరుగుబాటుకు ప్రేరేపించుచున్నారు. మరియు ఆంధ్రోద్యమములో తమసంపూర్ణఆధికారమును సంపాదించుకొనుటకు కాబోలును ప్రస్తుతమున్న పాలకవర్గమురొక్క "సభ్యత" యని ప్రకటించుచున్నారు. ఈ కాంగ్రెసుమిత్రుల నూరుపాళ్ళఅధికారములోనున్న కరీంనగరం జిల్లాకమిటీసంగతి యేమి? ఎన్ని స్థానికకమిటీలు స్థాపించి, ఏమికార్య నిర్మాణకార్యక్రమమును ఆచరించి, సాధించినది?

వర్కింగుకమిటీసభ్యులు "ఎన్నికలు జరిగినట్లయితే తాము ఓడిపోతామని భయపడుచున్నారు. అధికారపదవులు వూడిపోతవని భీతిపుట్టినది. అందుచేఅధికారాన్ని తమచేతులలో అట్టి పెట్టి ఉంచుకోవడానికి... ..." యనునాద్యవర్గము నైన కాంగ్రెసుమిత్రములు అనుచితకరమగు నిందాలోపణలు మోపుచున్నారు. వీరికిగల సమాధానములు పత్రికాప్రకటనవల్ల యిదివరకే యివ్వబడినది.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో, మహాసభజరుపుటఉచితముకాదని వర్కింగుకమిటీ నిర్ణయించినది. ఈక్లిష్టపరిస్థితులను ఎదురుకొనుటకు "మహాసభజరిపి" ప్రజలలో సంచలనము తెచ్చి, ప్రజాబత్తిడిప్రభుత్వంపై తేవలెనని మనకాంగ్రెసు మిత్రులవాదన, రాష్ట్రమునందు దినదినమొక కొత్తశాసనములు వస్తూయుండగా, రాష్ట్రమునందలి పత్రికలన్నియు (మనగోల్కొండకూడ) ప్రభుత్వాజ్ఞలవల్ల, తమ వైఖరిమార్చుకొని, ఏ విషయమును, ఏ కార్యకలాపములు వీరియు ప్రకటించజాలమని, ఏకాభిప్రాయులై పత్రికాప్రకటనగావించెను. మరియు ఆహారసమస్యలతో వెలువడు ప్రభుత్వాజ్ఞలు కాని, దేశములో జరుగుసంగతులు కాని తెలియజాలని ఆంధకారములో నున్నాము. ఈ పరిస్థితులలో మహాసభజరిపి, ఆహారసమస్యను పరిష్కరించుతామని తలచుట వట్టి భ్రమే కాక బూటకము.

ఇట్టిపరిస్థితులలో ఎన్నికలలోనికుతంత్రాలు, పిచ్చినినాదములు అహంకార జనితములవ్యర్థప్రచారములు. ఇరుపక్షములనుండి చెలరేగినచో, ఆంధ్రమహాసభను కుక్కలుచింపిన విస్తరిగాచేసి, కార్యకర్తలోను, ప్రజలలోను ఇంతవరకు ఏర్పడిన నమ్మకమును, ఉన్నతస్థాయిని మంటిలోగలుపుటకు పాలుపడుదుమేమోయని భీతిగలుగుచున్నది. వారి ఎన్నికలబాతిలాను మనమొప్పుకొని, దురహంకారముతో ఎన్నికలలోదిగి పోని, కార్యకర్తలను అనీతిపాలుజేసి, ఉద్యమాన్ని దేశానికి తీరనిష్టకలిగించినవారమగుదుము ఈ పరిస్థితులలో కొన్ని సూచనలు చేయుచున్నాము.

౧. మహాసభ వార్షికసమావేశము విషయమున వర్కింగుకమిటీచే నిర్ణయించునప్పుడు పార్టీభేదములులేక స్వతంత్ర్యముగానే నిర్ణయించబడినది.

౨ (౧౧)వ మహాసభ సందర్భమున ఈ పరిస్థితులలో ఎన్నికలకొరకు రెండుపార్టీలు జరిపెడి కలుషితదృష్టియుంచుకొని, ఈపరిస్థితులలో (౧౧)వమహాసభ జరుగుటకు నిర్ణయించడమైనచో. మనకాంగ్రెసు మిత్రులతో ఎన్నికల స్థానములన్నియు వదలుకొని, వారు అనుభవపడుచున్న విధానాల అమలుపెట్టుటకు అవకాశమిచ్చిన వారమగుదుము. కావున మనజాతీయవాదులు ఎవ్వరు కూడ ఏ ఎన్నికలకు అభ్యర్థిగానిలిచి పోటీచేయరాదు. ఇందువల్ల మహాసభలో సహాయనిరాకరణము చేయుచున్నామని ఎవ్వరుకూడ ఆపోహపడకూడదు.

౩ అసత్యము, అవనీతి, అసహ్యకరమైన విధానములు ఉద్యమములో చొరబడుటకు ఆసరా మనకారణము, ఈపోటీభావమేయని తేల్చుకతప్పదు. యిట్టివిధానముల ను బాల్యదశలోనే నిర్మూలనచేయుట మనజాతీయవాదులవిధి, కనుక మనము ఎన్నికలలో పోటీచేయక పోవుట యే మహాకారణమని మేము గ్రహించుచున్నాము.

మనము ఇప్పుడు అవలంబింపనున్న కొత్తవిధానమువల్ల, మనవరకు మనమేకాకుండా మనకాంగ్రెసు మిత్రులకుకూడా, ప్రకమవిధానములపైన ఉద్యమములో పని చేయుటకు మంచిమార్గముకల్పించిన వారమగుదుమని మేము నమ్ముచున్నాము.

మం. రామచంద్రరావు.

డాక్టరు చెన్నారెడ్డి,

జాతీయపక్ష కార్యకర్తలు

బలహీనమైన బిడ్డలకు

డొంగ్రే

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను.

ఆరోగ్యము నిచ్చును

సినిమాకాలములు:— మొదటిఆట 6-30, రెండవఆట 9-30 మరియు 3-30. నుండి మ్యాటినీలు మొదలు

పూంజీ

పంచోలీ ఆర్ట్ పిక్చర్స్ వారి అత్యుత్తమ

నాల్గవ చిత్రము

కథ మొదటినుండి చివరవరకు రసవత్తరముగా నుండి, అడుగడుగున కడుపుబ్బ నవ్వు పుట్టించు ఘట్టములలో నిండి యున్నది

నేటి నుండి ప్రారంభము

రాగిణీ, మనోరమా, బేబిఅక్తర్, అజ్మల్, మోతి, ఇస్మాయిల్ జపీల్, దుర్గామోటా, నటించినారు

నిషాత్ సినిమా

పుత్లిబావ్లి హైద్రాబాదు

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదధూమణి, భిషగ్వర పీసూరివారు వేదాంతశాస్త్ర విరచితము, సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికల పేర్లును, తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణకర్మలు, గొప్పఔషధయోగములు నవీనవైద్య మతమునకనుసరించి గుణములు వివరింపబడినవి. రు. 5-0-0 మనీఆర్డరుపంపి అగ్రిమెంటు స్టేషనరీ పేరు తెలుపుడు. చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి ఆర్ వ్రాసేది

హానిగలించు ఔషధాలనుండి జాగ్రత్త!

నిరపాయకరమై ప్రకృతిసిద్ధమైన "సికోసినా" ఉపయోగించండి. దీనిని పైపూతగా ఉపయోగించినయడల అన్నివయస్సులవారికి పుంస్త్వమును కలిగించి వివాహిత జీవితమును సార్థకము చేయును. ముసలివారలను యువకులుగా చేయును.

నం. 1బుడ్డి రు 3-8-0 స్పెషల్ బుడ్డి రు 5-0-0 వలయువారు

కథియవార్ స్టోర్సు

సుల్తాన్‌బజార్ హైద్రాబాదు, & జేమ్సుస్ట్రీట్ సికింద్రాబాద్. మరియు మెయిన్ రోడ్, గుల్బర్గా

వీర్యస్తంభనరసాయనము

5 గంటలు వీర్యము ఆపును.

చేతులారిడి ఈ వ్యాధి నుండు. వీర్యనష్టముచే పుంసత్వము తగ్గినవారు నవయవ్వనవంతులై పూర్వమువలె కామభోగ మనుభవించుటకు, పెట్టినదిపేరు. 30 సంవత్సరములనుండి అనేక కుండి రసజ్ఞుల శతావధానుల ఇక్కడచే దనిమాడిదనీ భళిరా యనిపించుకొనిన గొప్ప ఖ్యాతిపొందినమందు 2 పూటలలో ప్రత్యక్షగుణము కాకుంటే సొమ్ము వాపసు 40 దినముల వల్ల రు.5లు. వి. పి. ఖర్చులు ౦ 12 కాంపిలు ఆరవర్చులు వేరు

నపుంసకతైలం

వ్యాధియందు దుష్టమైనదునుచేతను సహామేహం చేతను కాలపరిమితిలేని ఆతిసంభోగం చేతను అంగనరములు కృశించి బహువిశ్లధమై ఉద్రావనశక్తి నశించి శ్రీ ... నరము లనగా కృశించునారికిది అమృతమై పూర్వమువలె యథాప్రకారము అంగపుష్టికలిగి తృప్తినిచ్చును సంభోగ సౌఖ్యము అనుభవింపగలరు. మాటి చెప్పినట్లు కవిలర్ తైల మువలె మాటి, కురుపులు లేకుండా వ్యాపించును.

1 సీసా రు 18 ఒ వి పి. 0-12-0

బంగారు నపుంసక తైలం

ప్రతిదినము భోగేచ్ఛగల శ్రీమంతులకు అప్పటప్పుడు ఉద్రేకము అన్నియు కలిగించి తనిశ్చిత నిత్యభోగశక్తిని కలిగించుటకు కస్తూరి బంగారముతో తయారైన అద్భుతతైలం 1 సీసా రు 25 వి.పి, ఆ 12 ప్రత్యేకించి 10 తులముల ప్రయోగము మొదట్లో వాడుకొని కుండిన,

గర్భనిరోధిని

స్త్రీలకు గర్భరాకుండా పుటువుకు 1, 3, సంవత్సరములకు రు 5లు, 3 4 సంవత్సరములకు రూ. 10 లు, ఎప్పటికి శాశ్వతంగా గర్భరాకుండుటకు రూ. 25 లు, వి. ఆ 12

డాక్టర్ రత్నం అండు సన్స్ మెడికల్ హాల్ అక్బరియాముల పేట, హైద్రాబాదు-దక్.

చందా వివరాలు
సంగరము చందా 6 హాలీ రూపాయలు
ఆరు నెలలకు „ 3-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంగచందా కల్దారు
విడి ప్రతి ౦-౧-౬
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

Only Popular Paper reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

Vol. 18 — No 83 | Published on every Monday and Thursday. Hyderabad Dn. | 6 — 3 — 1944

కాంగ్రెసువాదుల అబద్ధప్రచారము

కార్యకర్తలపై అసభ్య నిందారోపణలు

కార్యకర్తల సమాధానము

కొంతకాలమునుండి నిజాంరాష్ట్రాంధ్రమహాసభను ఆశ్రయించుకొన్న కమ్యూనిస్టు కాంగ్రెసు పార్టీవారు ఇటీవల కష్టపడి బెజవాడవరకు పోయి అక్కడ వారితోడివారితో గుసగుసలాడి కొన్ని చీల కరపత్రాలు "ఆంధ్రమహాసభ అభివృద్ధికి గొడ్డలిపెట్టు" యను శీర్షికతో అచ్చుకొట్టించుకొని అందు కార్యకర్తలపై అనీతికరముగా, అసభ్యతగా, అబద్ధపు మచ్చుటలను ప్రకటించి యేమేమో ప్రపంచము తలక్రిందైనట్లుగా తబ్బిబ్బుపడి పనిలేనిపనిగా ఆకాగితాలు పంచిపెట్టినారు. మాకు తెలియవచ్చినది. ఆపిచ్చివ్రాతలపు సజ్జనులలో అపోహలు కలుగకుండుటకై ఈ క్రిందివిధముగా దీనియొక్క సత్యమును స్పష్టపరచుచున్నాము.

[illegible]

లోని అడ్డాదిడ్డమాటల పరిణామమునుగుర్తించక, బాధ్యతాయుత మైన తనపైనవుండునది సామాన్యనీతియు, నియమములను లెక్కించక, తోటికార్యకర్తలతో ఏవిధముగా వర్తించవలయునో యను సామాన్య మర్యాదను నల్లఘించి వర్తించుకొనుట అత్యంతశోచనీయము.

స్థాయిసంఘము మరియు జిల్లాకమిటీలును పనిజేయుటలేదని నిందించిరి. కానీ దీనికి తగుదిద్దనములు యని యుచూ [illegible] వరంగల్లు [illegible] కమిటీవారియొక్క "ప్రతినయే కరువు [illegible]

[illegible]

మం. రామచంద్రరావు
డాక్టరు చెన్నారెడ్డి
ఆంధ్రమహాసభ జాతీయ కార్యకర్తలు

శ్రీ తారణనామ సంవత్సరములో వ్యాపారస్థులకు తారుమారు కాగలదు జాగ్రత్త!

రాబోవు తారణనామ సంవత్సరములో ప్రతియొక వ్యాపారస్థులకు ప్రతి వ్యాపారములో గొప్ప లాభనష్టములు కానున్నది. అందుచేత మేము శ్రీ వీరహనుమాన్‌స్వామి సహాయంవల్ల జ్యోతిషశాస్త్రము ప్రకారముగాను మరియు యీజ్యోతిషం వ్యాపారములలో యిరవయియేండ్లు అనుభవముండి బంగార, వెండి, దూది వేరుసెనగ మొదలగు సర్కులు తేజీమంది తెనుగు గుజరాతీ భాషలలో పుస్తకములు మాసవారీగా 12 మాసముల ఫలములు ముద్రించియున్నాము దీని వెల బి- జి- రూ-5/లు మాత్రమే పుస్తకములు కావలసినవారు తమ పూర్తి అడ్రసువ్రాస్తూ బి-జి-రు-2 అడ్వాన్సుగాపంపి రిజిష్టరు చేయించుకొనువారికిమాత్రం బి జి- రు 4 లుకు పంపబడును- కాన అడ్వాన్సులు 15-3-44 తేదీలోగా మాతావున రిజిష్టరుచేయించుకోనకోరినాము- అడ్వాన్సులు పంపిన వారికిమాత్రం పుస్తకములు 25-3-44 తేదీలో పంపబడును- క్రొత్తసంవత్సరములో తమ వ్యాపారములు మొదలు పెట్టుకొనవచ్చును-

కలుపుటయి ఉ 7 నుండి 8-30 మరి సా 6-30 నుండి 9-30 వరకు

ఇట్లు
శ్రీ వీరహనుమాన్ కాటన్ ఫోర్‌కాస్టు
పతంగేరా డి బిల్డింగు మాడి
కవాడిగూడ, శికింద్రాబాదు

ప్రభువుగారి సందేశము

(౧ వ పేజీ తరువాయి)

మాలనుండి వచ్చినను, చైనానుండి వచ్చినను వారి సహాయమునకు మనము ఋణపడియున్నాము. వారు నిష్ఠురుడును, దోపిడిగాడును అగు శత్రువునుండి మనభూమియొక్క పావిత్ర్యమును, అఖండతను కాపాడినారు. జపానీయు ఆక్రమిత దేశములలో నున్న మీరు వారికి ఇంకను ఋణపడియున్నారు. శత్రువుయొక్క దాస్యమునుండి మిమ్ములనుభారతీయ సైన్యములు విమోచనమివ్వగలవు. ఆ దేశములలో ఉన్న మీఅందరకును నేనుచెప్పునదిది. ఓర్పు వహింపుడు. ధైర్యమును కోల్పోకుడు, ఎందుకనగా యను భగవంతునికడనుండి వచ్చును. విజయము సమీపమునవున్నది.

"ఇటీవలచేయబడిన బర్మాదేశ స్వాతంత్ర్యము వంటి ప్రకటనములు మాటలమాయలు, రాజకీయకుతంత్రములు జపానీయ ఉద్దేశముల విషయములో మనము మోసపోవ మంచూరియా స్వాతంత్ర్యము విషయమునగడచిన ఏండ్లనుండి చైనాలోజరుగుచున్న వినాశకయుద్ధము జపానీయు దురుద్దేశమును స్పష్టపరచినది ఇండియా, బర్మా, మలయా, [illegible]

[illegible]

ఒక ఆశాకిరణము ప్రసరింపచేసిన విమోచనదినము త్వరలోరానున్నదని తెలిపినది ఇప్పుడు శత్రువశమందున్న హైద్రాబాదు బిరారురాష్ట్రసైనికులు మ. ఘ. వ. తమ ప్రభువు తమ్ముస్వాగతమిచ్చువారిలో ప్రథముడగునను భావముతో ఆనందపరవశులగుదురు. (ప్రభుత్వ ప్రకటన శాఖ నుండి)

వనపర్తి సంస్థానపు
అవ్వల్ తాలూక్దారు గారి

ప్రకటన

శ్రీరంగాపూర్ సందలి శ్రీరంగనాయకుల

జాతర

యిందుమూలముగా అందరకు తెలియచేయుట యేమనగా, జాతరస్థలమునకు చుట్టుపట్ల స్ఫోటకవ్యాధి ప్రబలియుండుటచే, ప్రభుత్వ ఆరోగ్యశాఖాధికారుల సలహాప్రకారము పై జాతర స్థాపికముగా జరుపుటకు నిర్ణయించబడినది కావున యాత్రికుల జాతరయందు పాల్గొను శ్రమతీసుకొనవద్దు యిందుకు వ్యతిరేకముగా వచ్చేవారు ఆపబడుదురు.

ఇట్లు తాలూక్దారు గారు
అహమద్ రహమతుల్లాఖాన్
మదదగార్

Printed and Published by [illegible] Golkonda [illegible] Press, Hyderabad [illegible] K. Prathap Reddy, B.A. B.L.